


# కరపత్రం

SINCE 2014

శుక్రవారం 09-05-2025 సంపుటి :0 సంచిక :206 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు :4

## సమస్యల విషయంలో మేం గిరిగీసుకోలేదు: హైడ్రా కమిషనర్ రంగనాథ్



**ముంపు బాధితుల సమస్యలను హైడ్రా వెంటనే పరిష్కరిస్తోందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు.**


హైదరాబాద్: ముంపు బాధితుల సమస్యలను హైడ్రా వెంటనే పరిష్కరిస్తోందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రజలు ఏ విభాగాన్ని సంప్రదించాలో తెలియని సమస్యల్ని హైడ్రా పరిష్కరిస్తోందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హైడ్రా కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ బుద్ధ భవన్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్ భవనాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హైడ్రా పోలీస్ స్టేషన్‌తో పాటు హైడ్రాకు సమకూర్చిన వాహనాలు, యంత్రాలను సైతం ప్రారంభించారు.

తరువాయి పేజి 2లో

# హైడ్రా అంటే కూలగొట్టడానికి కాదు..

## హైదరాబాద్ నగరాన్ని నిర్మించడానికి: సీఎం రేవంత్





- హైడ్రా అంటే కూల్చివేయడానికి కాదని, నగరాన్ని నిర్మించడానికి ఏర్పాటు చేసిన సంస్థ అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.
- హైడ్రాలో విపత్తు నిర్వహణ, ఆస్తి రక్షణ దళాలు ఉన్నాయి.
- 12 మంది ఎస్సైలు, 30 మంది కానిస్టేబుల్స్‌తో హైడ్రా పనిచేస్తుంది.
- హైడ్రా వర్షాలు వస్తే ప్రజలను కాపాడుతుంది, విపత్తులు వస్తే అండగా ఉంటుంది.
- నగరంలో 940 చెరువులకు గాను 420 కబ్జాకు గురయ్యాయని, నాలాలు మూసుకుపోయాయని సీఎం తెలిపారు.
- ట్రాఫిక్ జామ్‌కు నాలాల ఆక్రమణలే ప్రధాన కారణం.

తరువాయి పేజి 2లో

# మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం



ప్రభుత్వ మెడికల్ కళాశాల ద్వారా పేదలకు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఉచితంగా అందుతాయని,ఖమ్మం మెడికల్ కళాశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయటం చాలా సంతోషంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఈ ప్రభుత్వం దొరల కోసమో పాలకుల కోసమో పని చేసే ప్రభుత్వం కాదని అన్నారు. 9065 సీట్లలో వైద్య విద్యను అందజేస్తున్నామని,

తరువాయి పేజి 2లో

- వైద్య సేవల కోసం భారీగా నిధుల వెచ్చింపు
- ఖమ్మంలో మెడికల్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన
- పాల్గొన్న నలుగురు మంత్రులు



## సరిహద్దులో ఉద్రిక్తతల వేళ..

### హఠాత్తుగా న్యూఢిల్లీకి సౌదీ మంత్రి..!



భారత్-పాక్ ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకొన్న వేళ.. సౌదీ అరేబియాకు చెందిన ఓ జూనియర్ మంత్రి హఠాత్తుగా న్యూఢిల్లీకి వచ్చారు. ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ జూనియర్ మంత్రి అదెల్ అల్‌జుబైర్ నేడు దిల్లీకి వచ్చారు. ఆయన మన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో చర్చలు జరిపారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను చల్లార్చే చర్యల్లో భాగంగా ఈ పర్యటన చేపట్టినట్లు తెలుస్తోంది. దీనిపై విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ ఎక్స్‌వేదికగా పోస్టు చేశారు. తరువాయి పేజి 2లో

## 'ఆపరేషన్ సిందూర్'పై దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు

**ఆపరేషన్ సిందూర్ పై దుష్ప్రచారం చేసే వారికి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరించింది.**




2 లో

## ములుగు జిల్లాలో పేలిన మందుపాతర..

### ముగ్గురు పోలీసుల మృతి!




వాజేడు: ములుగు జిల్లాలో మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ముగ్గురు పోలీసులు మృతిచెందినట్లు సమాచారం. వెంకటాపురం మండల సరిహద్దు అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కోసం కూంబింగ్ చేస్తుండగా మందుపాతర పేలినట్లు తెలిసింది. అయితే ఈ విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులు ధ్రువీకరించలేదు.

ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో 22 మంది మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వెంకటాపురం పరిసర అటవీ ప్రాంతంలో పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తుండగా మందుపాతర పేలినట్లు సమాచారం.

# చొరబాటుకు యత్నం..

## పాక్ జాతీయుడిని కాల్చివేసిన బీఎస్ఎఫ్



2 లో

- ఈ పరిణామాల నేపథ్యంలో భారత-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.
- రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్ల మేర పాక్ సరిహద్దును పూర్తిగా మూసివేశారు. సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే కాల్చివేయాలని ఆదేశాలు జారీ చేశారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 09-05-2025

## సుప్రీం అంతిమ అస్త్రం ఆర్టికల్ 142




సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 అనే మూడో కన్నును తరచూ తెరవవలసి వస్తున్నది. ముఖ్యంగా పాలకుల, రాజకీయ నాయకుల స్వార్థ క్రీడ నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం దాని వినియోగించక తప్పడం లేదు. 2024 ఫిబ్రవరిలో చండీగఢ్ మేయర్ ఎన్నిక ఫలితాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఫలితంలో ఓడిపోయినట్టు ప్రకటించిన ఆప్ అభ్యర్థిని మేయర్ పదవికి ఎన్నికైనట్టు నిర్ధారించింది. అప్పుడు సుప్రీంకోర్టు ఇదే రాజ్యాంగ అధికరణను ప్రయోగించింది. మేయర్ ఎన్నికల నిర్వహణాధికారి అయిన బీజేపీ నాయకుడు అనిల్ మాసి తమ పార్టీకి అనుకూల పరిస్థితులు వచ్చేవరకు పోలింగ్ తేదీని వాయిదా వేస్తూ వచ్చారు. చివరికి కోర్టు జోక్యంతో 2024 జనవరి 30న జరిగిన ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్ ఉమ్మడి అభ్యర్థి ఒకవైపు, బీజేపీ అభ్యర్థి మరోవైపు బరిలో మిగిలారు. మొత్తం 36 మంది కౌన్సిలర్లలో 20 మంది ఆప్ అభ్యర్థికి, 16 మంది బీజేపీ అభ్యర్థికి ఓటు వేశారు. కానీ నిర్వహణాధికారి అనిల్ మాసి బీజేపీ అభ్యర్థి గెలిచినట్టు ప్రకటించారు. ఆప్ అభ్యర్థికి స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పటికీ అతనికి పడిన ఓట్లలో ఎనిమిదింటిని చెల్లనివిగా చేసి బీజేపీ అభ్యర్థి గెలిచినట్టు ప్రకటించారు. ఇందుకోసం ఆ ఎనిమిది బ్యాలెట్ పత్రాలను తానే స్వయంగా పాడుచేసి వాటిని చెల్లని ఓట్లుగా ప్రకటించారు. ఆ విధంగా మెజారిటీ ఓటర్ల అభీష్టాన్ని కాలరాశారు. ఈ మోసాన్ని గమనించిన సుప్రీం కోర్టు ఆర్టికల్ 142 ద్వారా తనకు సంక్రమించిన విశేష అధికారాలను వినియోగించి బీజేపీ అభ్యర్థి ఎన్నికను రద్దు చేసింది. ఆప్ అభ్యర్థి గెలిచినట్టు తానే ప్రకటించింది.

తమిళనాడు గవర్నర్ దీర్ఘ కాలంగా తన వద్ద ఉంచుకొని బూజు పట్టించిన బిల్లులకు పచ్చ జెండా ఊపిన తాజా తీర్పును కూడా సుప్రీంకోర్టు 142వ అధికరణ నుంచి తనకు సంక్రమించిన ఎదురులేని అధికారాలతోనే ఇచ్చింది. పెండింగ్‌లోని 10 తమిళనాడు బిల్లులూ ఆమోదం పొందినట్టు తానే ప్రకటించింది. న్యాయమూర్తులు జె.బి.పార్థివాలా, ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం ఈ తీర్పును ప్రకటించింది. రాష్ట్రపతిని సైతం నియమబద్ధం చేయడం ఈ తీర్పులోని విశేషం. తిప్పి పంపిన బిల్లులను శాసనసభ మళ్ళీ ఆమోదించి పంపితే చెప్పుకోదగిన మార్పులుంటే తప్ప వాటిపై గవర్నర్ ఆమోద ముద్ర వేసి తీరవలసిందే అని ధర్మాసనం స్పష్టం చేసింది. గవర్నర్లు తన పరిశీలనకు పంపిన బిల్లులను రాష్ట్రపతి మూడు మాసాలకు మించి తన వద్ద ఉంచుకోరాదనీ చెప్పింది. గవర్నర్లు తనకు పంపే బిల్లులను ముఖ్యంగా వాటి రాజ్యాంగబద్ధత మీద వారు ఆందోళన వ్యక్తం చేసినప్పుడు రాష్ట్రపతి వాటిని సుప్రీంకోర్టు అభిప్రాయానికి పంపవచ్చునని మహోన్నత న్యాయ స్థానం సూచించింది. రాష్ట్రపతికే గీత గీసిన ఈ తీర్పు సహజంగానే పాలక బీజేపీ అసంతృప్తికి, ఆగ్రహానికి కారణమైంది. ఆర్టికల్ 142 ప్రజాస్వామ్య శక్తుల మీద ప్రయోగానికి సుప్రీంకోర్టు చేతిలో 24 గంటలూ అమరిన అణు క్షిపణి అని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ విరుచుకుపడ్డారు. ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం రాష్ట్రపతినే ఆదేశించడమేమిటని హూంకరించారు. తమిళనాడు బిల్లులపై తీర్పు సందర్భంగా, వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసి, వాటిని నిలిపివేస్తామని చెప్పిన విషయంలోనూ బీజేపీ నేతలు అసహనాన్ని వెళ్ళగక్కుతున్నారు. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థల పరిధుల్లో సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంటున్నదనే నింద దూసుకొచ్చింది.

సుప్రీంకోర్టు తన ముందుకు వచ్చిన కేసులో పరిపూర్ణమైన న్యాయం చేయడం కోసం 142 ఆర్టికల్ దానికి విశేష అధికారాలను కట్టబెట్టింది. అమలులో ఉన్న ఎటువంటి నియమాలను, పద్ధతులనైనా పక్కనబెట్టి నిర్ణయం తీసుకునే స్వేచ్ఛను ఇచ్చింది. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో సుప్రీంకోర్టు 142 ద్వారా బలంగా కాలు మోపి ఉండకపోతే ప్రజాస్వామ్యానికి ఎంత అన్యాయం జరిగి ఉండేదో! ఆ వ్యవహారంలో బీజేపీ పరీక్షల్లో కాపీ కొట్టి దొరికిపోయిన బడుద్దాయి విద్యార్థిలా వ్యవహరించింది. ప్రజాస్వామ్య మూల స్తంభాన్ని పెరికివేసింది. ఆర్టికల్ 142 సకాలంలో కలుగజేసుకొని దానిని సరిజేసింది.ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల గవర్నర్లు ఆయా రాష్ట్రాల్లో ప్రజల తీర్పును అమలు కానీయకుండా సైంధవ పాత్ర పోషిస్తున్నారు. అక్కడి ప్రజల సంస్కృతులను విశ్వాసాలను అవహేళన చేస్తున్నారు. బిల్లులను సంవత్సరాల తరబడి ఆపి ఉంచడం ద్వారా రాజ్‌భవన్ పాలనను నడిపిస్తున్నారు. వాటిని అకారణంగా రాష్ట్రపతి పరిశీలనకు పంపడం ద్వారా దీర్ఘనిద్రలోకి నెట్టివేస్తున్నారు. ప్రజాస్వామ్యం గురించి దిక్కులు పిక్కటిల్లే స్వరంతో గొంతు చించుకునే కేంద్ర పాలకులు ఉపరాష్ట్రపతిని, తమ ఎంపీలను ప్రజాస్వామ్యం మీదికి ఉసిగొల్పుతున్నారే గాని గవర్నర్లను దారిలో పెట్టడం లేదు. అందుచేతనే సుప్రీంకోర్టు తరచూ 142 కత్తిని ఒరలోంచి తీసి ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసి వస్తున్నది. ఈ ఆర్టికల్‌ను అణు క్షిపణితో పోల్చాడంటే ఉపరాష్ట్రపతి ఎంత ప్రజాస్వామ్య వ్యతిరేకో అర్థం చేసుకోవచ్చు.

ఆర్టికల్ 142 మొదట్లో 118 అధికరణగా అవతరించింది. దీనిని 1949 మే 27న రాజ్యాంగ సభ ఆమోదించింది. వాస్తవానికి ఈ అధికరణను ఆ రోజున రాజ్యాంగ సభలో చర్చకు పెట్టారు. కానీ ఆ సభ దానిపై చర్చ చేపట్టకుండా నేరుగా ఆమోద ముద్ర వేసింది. పరిపూర్ణ న్యాయం చేయడం కోసం సుప్రీంకోర్టుకు ఈ ఆర్టికల్ ద్వారా తిరుగులేని అధికారాలు కట్టబెట్టడం అవసరమేనని భావించి రాజ్యాంగ సభ ఎటువంటి చర్చ చేపట్టకుండా దానిని ఆమోదించిందని స్పష్టపడుతున్నది. అమల్లో గల చట్టాలు మౌనంగా ఉన్నచోట తగిన న్యాయం జరిగేలా చూడ్డానికి ఈ ఆర్టికల్ రూపుదాల్చింది. ప్రత్యేక సందర్భాల్లో ఎటువంటి నియమపాలనతో నిమిత్తం లేకుండా నేరుగా విడాకులు మంజూరు చేసే అధికారాన్ని ఆర్టికల్ 142 సుప్రీంకోర్టుకు కట్టబెడుతుంది. ఆ దంపతులను తిరిగి కలిపి ఉంచడం ఎంతమాత్రం సాధ్యం కాని పని అని సుప్రీంకోర్టు సంతృప్తి చెందితే 6%–%18 నెలల కాలం వేచి చూడవలసిన అవసరం కూడా లేకుండా ఈ అధికరణ కింద నేరుగా విడాకుల ఉత్తర్వులు జారీ చేయవచ్చు. సకాలంలో ఫీజు కట్టలేక ప్రవేశ అర్హత కోల్పోయిన ఒక దళిత విద్యార్థిని ధన్బాద్ ఐఐటీలో చేర్పిస్తూ 2024 అక్టోబర్‌లో సుప్రీంకోర్టు ఆర్టికల్ 142ని ఉపయోగించింది. గతంలో భోపాల్ గ్యాస్ లీకేజీ ఘోర విషాదం కేసు అమలులో గల చట్ట పరిధి దాటి బాధితులకు అధిక పరిహారం చెల్లించేలా యూనియన్ కార్బైడ్ యాజమాన్యాన్ని ఆదేశించడానికి సుప్రీంకోర్టు 142నే ప్రయోగించింది. అయోధ్య వివాదం పరిష్కారంలోనూ, జాతీయ రహదారులకు 500 మీటర్ల లోపు మద్యం దుకాణాలు ఉండరాదని ఇచ్చిన తీర్పులోనూ, పని స్థలాల్లో లైంగిక వేధింపుల నిరోధానికి మార్గదర్శకాలు రూపొందించిన సందర్భంలోనూ... ఇంకా అనేక కేసుల్లో ఈ ఆర్టికల్ ఉపయోగపడింది. ప్రభుత్వాలు గాని, సంస్థలు గాని రాజ్యాంగాన్ని కాదని ఇష్టానుసారంగా వ్యవహరించడానికి సాహసించినప్పుడు ఆర్టికల్ 142కి పని చెప్పక తప్పని పరిస్థితి సుప్రీంకోర్టుకు కలుగుతున్నది. అంతేకాదు, రాజ్యాంగ మౌలిక నిర్మాణం సిద్ధాంతం పార్లమెంటు కంటే సుప్రీంకోర్టును ఉన్నతమైనది చేస్తున్నది.

కేశవానంద భారతి, కేరళ ప్రభుత్వం కేసులో 7:6 మెజారిటీ తీర్పు ద్వారా అత్యున్నత న్యాయస్థానం రాజ్యాంగ మౌలికత సిద్ధాంతాన్ని స్థిరపరచింది. కొన్ని రాజ్యాంగ మౌలిక లక్షణాలను రాజ్యాంగ సవరణల ద్వారానైనా మార్చే హక్కు ఉండదని స్పష్టం చేసింది. పార్లమెంటు చేసిన అటువంటి రాజ్యాంగ సవరణలను సుప్రీంకోర్టు రద్దు చేసిన సందర్భాలు ఉన్నాయి. రాజ్యాంగానికి గల సర్వోత్కృష్టత, చట్టబద్ధ పాలన, ఫెడరలిజం, సెక్యులరిజం, న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యం ప్రాథమిక హక్కులు వంటివి కొన్ని రాజ్యాంగ మౌలిక లక్షణాల కిందికి వస్తాయి. అందుచేత న్యాయవ్యవస్థ కంటే పార్లమెంటే గొప్పది, ఆర్టికల్ 142 అక్రమమైనది అనే వాదనలతో ఎంతమంది ధన్‌ఖడ్‌లు గింజుకున్నా ప్రయోజనం ఉండదు. అయితే అధికార పార్టీకి చెందిన ఇటువంటి ఉత్సవ విగ్రహాలు చీటికి మాటికి న్యాయ వ్యవస్థపై దాడికి సమకట్టడం, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల గవర్నర్లు ఉల్లంఘనలకు పాల్పడడం ప్రజాస్వామ్యానికి ముప్పునే సూచిస్తున్నాయి.

## హైడ్రా అంటే కూలగొట్టడానికి కాదు..

## హైదరాబాద్ నగరాన్ని నిర్మించడానికి: సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

హైడ్రా అంటే పేదల ఇళ్లను కూలగొట్టడానికి ఏర్పాటు చేశారని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కానీ హైడ్రా అంటే కూలగొట్టడానికే కాదు.. హైదరాబాద్ నగరాన్ని నిర్మించడానికి ఏర్పాటు చేసిన సంస్థ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొందరు కడుపు మంటతో హైడ్రా గురించి దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. మూసీని ఆక్రమించిన వారికీ, నాళాలు, చెరువులను కబ్జాలు చేసిన వారికే హైడ్రా అంటే భయం అని అన్నారు. గురువారం హైదరాబాద్ లోని బుద్ధభవన్ దగ్గర నిర్మించిన హైడ్రా పోలీస్ స్టేషన్ తో పాటు హైడ్రా వెబ్ సైట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చేసిన కీలక వ్యాఖ్యలు:హైడ్రాలో డిజాస్టర్ మేనేజ్మెంట్, అసెట్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఉన్నాయి12 మంది ఎస్సైలు, 30 మంది కానిస్టేబుల్స్ ఉన్నారు

హైడ్రా వర్షాలు వస్తే ప్రజలను కాపాడుతారు.. విపత్తులు వస్తే అండగా ఉంటారుహైడ్రా టీమ్.. చెట్లు కూలితే తొలగిస్తున్నారు.. కరెంటు పునరుద్ధరిస్తున్నారువరదల్లో ప్రజలను ఎలా కాపాడాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారుకోటి 20 లక్షల మంది నగర వాసులు ఉన్నారు. 940 చెరువులకు 420 కబ్జాలకు గురయ్యాయి.. నాలాలు మూసుకుపోయాయిట్రాఫిక్ జాం కు కారణం.. ఆక్రమణ కాదా.. నాలాలు ఆక్రమించినందుకే కదా ట్రాఫిక్ జామ్ గండిపేట్, ఉస్మాన్ సాగర్ లలో డైరెక్ట్ గా నిర్మాలు చేపడుతున్నారు.ఫామ్ హౌజ్ ల మురికి నీటిని జలాశయాలలోకి పంపిస్తున్ననారు పరిస్థితి ఇలాగే ఉంటే హైదరాబాద్ ప్రజలకు తాగు నీరు ఎలా అందించాలి చెరువుల కబ్జా చేసి నిర్మాణాలు కట్టడం వలన నీళ్లు ఇండ్లల్లోకి వస్తున్నాయి అందుకే పేదలను కాపాడేందుకే.. హైట్రా ఏర్పాటు చేశాం బతుకమ్మ పండుగ బతుకమ్మ కుంటలోనే నిర్వహించాలని నిర్ణయించాం గొప్ప వ్యక్తులు గా చెప్పుకునేవారు చెరువులను కబ్జా చేశార అలాంటి వారిపై చర్యలు తీసుకుని చెరువులను కాపాడటం తప్పా ఎవరైతే మూసీ ఆక్రమణలను ప్రోత్సహించారో, నాలాలను ఆక్రమించారో, అక్రమ నిర్మాణాలను చేపట్టారో వారికే.. హైడ్రా అంటే భయం.. ఈ నగరాన్ని ఇలాగే వ దిలేద్దామా.? కొందరు కడుపు మంటతో తమను వ్యతిరేకించినా దూషించినా పట్టించుకోవడం లేదు మూసీని కబ్జా చేసిన పెద్ద వాళ్లను తొలగించి పేదలకు డబుల్ బెడ్ రూమ్స్ ఇస్తున్నాం. ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ.. కాపాడుకోవాలి: 1908లో ఆనాడు వచ్చిన వర్షాలు నిజాం సర్కార్ ను కదిలించింది.. వరదలనుంచి మానవాలిని కాపాడేందుకు ఒక గొప్ప ఆలోచనతో మోక్షగుండం విశ్వేశ్వరయ్య అందించిన కట్టడాలే మూసీ నదీ, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్.. మూసీ, ఈసా నదులను ఒడిసిపట్టి నీటిని నిల్వ ఉంచేందుకు ఈ జలాశయాలను నిర్మించారు.శతాబ్దం కింద కట్టిన జంట జలాశయాలు ఇప్పటికీ మనకు నీరు అందిస్తున్నాయి.ఇంత పెద్ద జలాశయాలను కబ్జా చేశారు. అక్కడ ఫామ్ హౌజ్ లు ఏర్పాటు చేసుకుని మురుగునీరును వదులుతున్నారు ఆ నీటిని మనం తాగాలా..? వారిపై చర్యలు తీసుకోకూడదా..? చెరువులు మనకు పూర్వీకులు ఇచ్చిన ఆస్తి.. కనుమరుగైతే మనుగడ కష్టం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది ఫ్యూచర్ సిటీలు, హైటెక్ సిటీలు కట్టుకుని ఓల్డ్ సిటీని మరిచిపోతున్నాం ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ.. కాపాడుకోవాలని నిర్ణయించుకున్నాం మెట్రో పాలిటన్ సిటీలు నివాస యోగ్యంగా లేవు: బెంగళూర్ లో బోర్లు పడే పరిస్థితి లేదు.. పెద్ద పెద్ద సంస్థలు వలసలు వెళ్లే పరిస్థితి తాగడానికి విలవిలలాడి ప్రజలు వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడింది ముంబై, చెన్నైలలో వరదలు వస్తే నగరాలు మునిగిపోయే పరిస్థితి ఢిల్లీ కాలుష్యంతో ప్రభుత్వ సంస్థలకే సెలవులు ఇచ్చే పరిస్థితి ఇదంతా మానవ తప్పిదం.. మెట్రో పాలిటన్ సిటీలు నివాస యోగ్యం కాని నగరాలుగా మారుతున్నాయి ఈ ఉపద్రవం నుంచి గుణపాఠం నేర్చుకోకుంటే హైదరాబాద్ కూడా వాటి సరసన చేరే పరిస్థితి ఉంది అందుకే ఎవరెన్ని విమర్శలు చేసినా.. ఎంత దుష్ప్రచారం చేసినా కాపాడాలని నిర్ణయించుకున్నాం.

## చొరబాటుకు యత్నం..

## పాక్ జాతీయుడిని కాల్చివేసిన బీఎస్ఎఫ్

మొదటి పేజీ తరువాయి

భారత్‌లోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని సరిహద్దు భద్రతా దళానికి చెందిన జవాన్లు కాల్చివేశారు. బుధవారం అర్ధరాత్రి పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ సెక్టార్‌లో ఈ ఘటన జరిగింది. చీకటిలో ఉద్దేశపూర్వకంగానే ఆ వ్యక్తి దూసుకురావడాన్ని గమనించి ఈ కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. తర్వాత మృతదేహాన్ని పోలీసులకు అప్పగించారు. అతని దగ్గర నుంచి పాకిస్థాన్‌లో తయారైన వ్యవసాయ రసాయనాలను స్వాధీనం చేసుకున్నారు.

మంగళవారం రాత్రి అందరూ నిద్రపోతున్నవేళ.. క్షిపణులు, డ్రోన్లతో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో భారత్ విరుచుకుపడింది. సరిహద్దుకు ఆవల 100 కిలోమీటర్ల దూరం వరకూ వెళ్లి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చింది. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకుంది. ఈ తరుణంలో సరిహద్దులో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకొంటున్న రాష్ట్రాల్లో భద్రతా చర్యలు పెంచారు.

### ఉగ్రమూకపై రుద్రతాండవం

రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్ల మేరకు ఉన్న పాక్ సరిహద్దును సీల్ చేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. పంజాబ్ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకొంది. సరిహద్దుల్లోని ఆరు జిల్లాల్లో పాఠశాలలను మూసివేసింది. జమ్మూకశ్మీర్లో నేడు కూడా పాకిస్థాన్ దళాలు శతఘ్ని గుండ్లను కాలుస్తున్నాయి. దీంతో మన సైన్యం దీటుగా బదులిస్తోంది. పౌర నివాసాలే లక్ష్యంగా పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది. ఇప్పటికే వీటిల్లో ఒక జవాన్ సహా 13 మంది చనిపోయారు. ఈ పరిణామాల వేళ భారత వాయుసేన అత్యంత అప్రమత్తత పాటిస్తోంది.

## సరిహద్దులో ఉద్రిక్తతల వేళ..

## హఠాత్తుగా న్యూఢిల్లీకి సౌదీ మంత్రి..!

మొదటి పేజీ తరువాయి

"సౌదీ అరేబియా మంత్రి అదెన్ అల్ జుబైర్‌తో సమావేశం జరిగింది. ఉగ్రవాదాన్ని అణచివేసే విషయంలో భారత్ దృక్కోణాన్ని ఆయనకు వివరించాను" అని జైశంకర్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్–పాక్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా సౌదీ మంత్రితో భేటీ జరిగింది. ఆ తర్వాత ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చితో మన విదేశాంగ మంత్రి భేటీ అయ్యారు. ఇప్పటికే భారత్–పాక్‌ల మధ్య రాజీ కుదిర్చేందుకు తాము సిద్ధమని ఇరాన్ వెల్లడించింది. ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ.. "సోదరుల్లాంటి పొరుగుదేశాలే మాకు అత్యున్నత ప్రాధాన్యం" అని పేర్కొన్నారు. అంతేకాదు.. భారత్, పాక్‌లోని తమ దౌత్యకార్యాలయాల సహకారంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గిస్తామని పేర్కొన్నారు.

పాకిస్థాన్‌ను కూడా అరాగ్చి ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే సందర్శించారు. అక్కడి నాయకులతో చర్చించి.. తిరిగి ఇరాన్‌కు వెళ్లారు. ఆ తర్వాత న్యూదిల్లీకి వచ్చారు.

## మెడికల్ కాలేజీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం



మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. పది సంవత్సరాలు బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 5,950 కోట్లు– ఖర్చు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఒక్క ఏడాదిలో రూ. 11,482 కోట్లు– ఖర్చు చేసిందన్నారు. వరంగల్‌లో సభ పెట్టి అడ్డగోలు మాటలు మాట్లాడిన వారికి ఈ లెక్కలు తెలియాలని చెబుతున్నానని అన్నారు. 90 లక్షల కుటుంబాలకు రూ. 10 లక్షల వరకూ లబ్ధి చేకూర్చి వైద్యం అందించామని తెలిపారు. గత ప్రభుత్వం గాలికి వదిలేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిన వైద్య రంగాన్ని గాడిన పెడుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు.నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణానికి గురువారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యా వైద్య రంగాలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు. ప్రపంచంతో పోటీపడేలా విద్యా వైద్య రంగాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన సముదాయ నిర్మాణానికి శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన మంత్రి తుమ్మల ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా నాగపూర్, అమరావతి నేషనల్ హైవే పక్కన మెడికల్ కాలేజ్ నిర్మాణం జరుగుతుందన్నారు. ఖమ్మంలో రూ. 130 కోట్లతో అద్భుతమైన మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురై విద్య, వైద్య ఆరోగ్యశాఖ శాఖలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలి వెయ్యి కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టిన అన్నిటినీ క్లియర్ చేస్తున్నామన్నారు. విద్య వైద్య రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణాన్ని పూర్తి చేస్తుందన్నారు. అన్ని రకాల మౌలిక వసతులతో మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తి చేయబోతు న్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. మా అందరికీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదర్శమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రూ. 130 కోట్లతో ఖమ్మంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతోందని, గోదావరి పరివాహక ప్రాంతంలో ఆరోగ్యశాఖ ప్రైమరీ హెల్త్ సెంటర్లు ఏర్పాటు– చేస్తున్నామన్నారు. 16 నెలల పాలనలో వరంగల్, కరీంనగర్, ఖమ్మం జిల్లా ప్రజలకు సూపర్ స్పెషాలిటీ– వైద్య సేవలు అందించేందుకు కృషి జరుగుతోందన్నారు. తర్వలోనే ఖమ్మంకు ఆర్గాన్ రిట్రీ–వర్ సెంటర్ ఏర్పాటు– చేస్తున్నామని, వరంగల్‌లో రూ. 39 కోట్లతో రీజీనల్ క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు–
చేస్తామని తెలిపారు. అలాగే ఖమ్మంలో వ్యాస్కులర్ యాక్సెస్ సెంటర్‌ను ఏర్పాటు–చేస్తున్నామన్నారు. అన్ని గ్రామాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కోరిక మేరకు నర్సింగ్ కళాశాల ఏర్పాటు– చేస్తున్నామని దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. మిడ్ వైఫరీ కోర్సులు విద్యార్థులకు అందుబాటు–లో ఉంచబోతున్నామని, పేద వారికి వైద్యం అందుబాటు–లో ఉండాలని మంత్రి దామోదర అభిప్రాయం వ్యక్తం చేశారు.

## 'ఆపరేషన్ సిందూర్'పై

## దుష్ప్రచారం చేస్తే కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' పై దుష్ప్రచారం చేసే వారికి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరించింది. ఆపరేషన్ సిందూర్‌పై నకిలీ వార్తలు, తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసినా.. పోస్టులు పెట్టినా చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. సోషల్ మీడియాను నిశితంగా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది. అలాంటి సందేశాలు షేర్ చేసిన వారి వివరాలను 8712672222 నంబర్ వాట్సప్ ద్వారా పంపించవచ్చని సూచించింది.

## సమస్యల విషయంలో మేం

## గిరిగీసుకోలేదు: హైడ్రా కమిషనర్

## రంగనాథ్

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రంగనాథ్ మాట్లాడుతూ.. "ఫలానా సమస్య మా పరిధిలోకి రాదు అని మేం గిరిగీసుకోలేదు. ఏ శాఖకు చెందిన విధి అయినా.. ముందుగా ఆ పనిని మేం పూర్తి చేస్తున్నాం. హైడ్రా వల్ల చెరువులు, నాలాల కబ్జాలు తగ్గిపోతున్నాయి" అని పేర్కొంటూ హైడ్రా చేస్తున్న పలు కార్యక్రమాలను రంగనాథ్ వివరించారు.

## ప్రధాని మోదీతో హెూంశాఖ కార్యదర్శి భేటీ


ఇంటర్నెట్‌డెస్క్: నియంత్రణ రేఖ వెంబడి పాక్ రేంజర్లు విచక్షణారహితంగా పౌరులపై కాల్పులు జరుపుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ తో కేంద్ర హెూంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ భేటీ అయ్యారు. సరిహద్దు గ్రామాల్లోని ప్రజల భద్రతపై వీరు చర్చించారు .

ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత్ మెరుపు దాడులు చేసిన సంగతి తెలిసిందే. దీంతో భారత్– పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రతరమయ్యాయి. సరిహద్దుల్లోని నివాస ప్రాంతాలే లక్ష్యంగా పాక్ కాల్పులు జరుపుతోంది. దీంతో అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అంశంపై గోవింద్ మోహన్‌తో మోదీ చర్చించారు. గత 14 రోజులుగా పాక్ బలగాలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. ఈ కాల్పుల్లో ఇప్పటివరకు 13 మంది పౌరులు మృతి చెందగా.. 50 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో 44 మంది పూంఛ్ సెక్టార్‌కు చెందినవారుగా అధికారులు తెలిపారు. మరణించిన వారిలో ఓ జవాను కూడా ఉన్నారు. పాక్ షెల్లింగ్‌లో గాయపడి 5వ ఫీల్డ్ రెజిమెంట్‌కు చెందిన లాన్స్ నాయక్ దినేశ్‌కుమార్ అమరుడైనట్లు వైట్ నైట్ కోర్ ధ్రువీకరించింది.

మంగళవారం అర్ధరాత్రి వేళ.. పాకిస్థాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ విరుచుకుపడింది. అక్కడి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చి పహల్గాం దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది.

# ఆపరేషన్ సింధూర్ జిందాబాద్

- సైన్యం తోనే మనం..దేశం కోసం అందరం








మల్లిగారి కరుణాకర్, కరపత్రం ప్రతినిధి

కాశ్మీర్,పహల్గాం లో అమాయక పర్యాటకులను మతం పేరిట అకారణంగా చంపిన జీహాదీ టెర్రరిస్టుల దుశ్చర్య పట్ల భారత సైన్యం తగిన జవాబిచ్చిందని, దేశ పౌరుషాన్ని చాటిన మన దేశ త్రివిధ దళాలకు భారతీయులు సంఘీభావం ప్రకటిస్తున్నారని మేడ్చల్ ఎమ్మెల్యే శ్రీ చామకూరి మల్లారెడ్డి అన్నారు.భారతదేశ స్వాతంత్ర కాలం నుండి పాకిస్తాన్ మన భారత దేశం పట్ల అనవసర ద్వేషం తో వ్యవహరిస్తున్నదని, దశాబ్దాలుగా హింసా కార్యక్రమంతో హత్యాకాండ కొనసాగిస్తున్నదని మల్లారెడ్డి అన్నారు.భారత దేశం సహనానికి , సామరస్యానికి మారుపేరని అన్నారు.మన సహనాన్ని మంచితనాన్ని అలుసుగా తీసుకున్న పాకిస్తాన్ టెర్రరిజాన్ని పెంచి పోషించి మన దేశం పట్ల శత్రుత్వ ధోరణితో బతుకుతున్నదని అన్నారు.పాకిస్తాన్ టెర్రరిస్టులను మన దేశంలోనికి పంపి అమాయకులను హత్యలు చేస్తున్నదని కానీ ఇకపై పాకిస్తాన్ ఆటలు సాగవని అన్నారు.మొన్న మన భారత సైన్యం జరిపిన జవాబు కార్యక్రమం తో పాకిస్తాన్ కు అసలు విషయం భోదపడి ఉంటుందని మల్లారెడ్డి అన్నారు.మన భారత సైన్యం పాకిస్తాన్ పట్ల అనుసరించిన జవాబు ధోరణికి మొత్తం దేశం సమర్థన ఉందని అన్నారు.నిన్న, గురువారం రోజున మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ఫర్ ఉమెన్స్ లో భారత సైన్యం నిర్వహించిన “ఆపరేషన్ సింధూర్” విజయం పట్ల విద్యార్థినిలతో కలిసి శ్రీ మల్లారెడ్డి భారత దేశ సైనికులకు సంఘీభావం తెలియజేయడం జరిగింది.ఇండియన్ ఆర్మీ హమ్ తుమహరే సాత్ హై అంటూ,భారత్ మాతాకి జై అంటూ విద్యార్థినులు నినదించారు

# హుజురాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుక నిర్వహించారు



**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ మే 8**

హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నేత రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ & రావాణా శాఖా మంత్రి వర్యులు పోన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి కిరణ్ కుమార్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుల్ల రాధ హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మేకల తిరుపతి హుజురాబాద్ పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు యేముల పుష్పలత మార్కెట్ కమిటీ చైర్మన్ గుడూరి రాజేశ్వరి–స్వామి రెడ్డి హుజురాబాద్ హనుమాన్ టెంపుల్ చెర్మెన్ కొలిపాక శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు హుజురాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చల్లూరి రాహుల్ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి మిడిదొడ్డి రాజు ఎస్సీ సెల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ర రవీందర్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి తరుణ్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు గొస్కుల నాగమణి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఆలేటి సుశీల మైనారిటీ నాయకులు యండి అఫ్సర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేరెళ్ళ మహేందర్ గౌడ్ నర్సింగ్ రాంశకర్ గౌడ్ యండి ఇమ్రాన్ మోరె తిరుపతి రాజ్ కుమార్ ఉమాపతి రావు కుమార్ సొల్లు సునిత కడారి తిరుమల అనిల్ వినొద్ గణేష్ ఎర్ర నాగరాజు కుంట నర్సింహారెడ్డి యండి రియాజ్ యండి సలీం రాధ యండి కరీమా తదితరులుపాల్గొన్నడం జరిగింది

# రోహింగ్యా ముస్లింలను గుర్తించి వెంటనే వారి దేశాలకు పంపించాలి

అంకతి భరత్,జర్నలిస్ట్ మెట్టుపల్లి

- ఇబ్రహింపట్నం తహశీల్దార్ కు బిజెపి నాయకుల వినతి



తహసీల్దార్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

రోహింగ్యా ముస్లింలను గుర్తించి వెంటనే వారి స్వదేశాలకు తిప్పి పంపించాలని ఇబ్రహింపట్నం మండల భారతీయ జనతా పార్టీ నాయకులు గురువారం ఇబ్రహింపట్నం తహశీల్దార్ శ్రీ ప్రసాద్ గారికి వినతిపత్రం సమర్పించారు.మండల వ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్యా ముస్లింలను గుర్తించి వారిని వెంటనే వారి స్వదేశాలకు పంపించాలనన్నారు.అనంతరం మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి మాట్లాడుతూ గత నెల ఏప్రిల్ లో పహల్గాం లో అమాయక భారతీయులపై జరిగిన మారణకాండ పై ప్రత్యేక దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా పాకిస్తాన్, బంగ్లాదేశ్, మయన్మార్ రోహింగ్యా ముస్లింలను దేశం నుండి వారి స్వదేశాలకు వెళ్లవలసినదిగా ఆదేశించింది.అటువంటి వారెవరైనా మన మండలంలో నివసించి ఉన్నట్లయితే భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున, వెంటనే స్పందించి, అక్రమ వలసదారులు గుర్తించి అటువంటి వారిని వారి స్వదేశాలకు పంపించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పంతంగి వెంకటేష్, జిల్లా నాయకులు శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షులు తిరుమల చారి, మండల నాయకులు సురేష్, మహేందర్, గంగారెడ్డి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన శాసనమండలి కంటెస్టెంట్ అభ్యర్థి సిలివేరి శ్రీకాంత్




**కరపత్రం ప్రతినిధి ప్రతినిధి మే 8**

జమ్మికుంట పట్టణానికి చెందిన శాసనమండలి కంటెస్టెంట్ అభ్యర్థి సిలువేరి శ్రీకాంత్ గురువారం రోజున కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ను మర్యాదపూర్వకంగా కలిసి పూల పూల మొక్కను అందజేశారు ఈ సందర్భంగా సిలివేరి శ్రీకాంత్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట హుజురాబాద్ ఇల్లందకుంట వీణవంక మండలాలలో విచ్చలవిడిగా గంజాయిని స్మగ్లింగ్ చేయడం వలన విద్యార్థులు గంజాయి వ్యసనానికి అలవాటై వారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుతుందని ఈ సందర్భంగా సిలివేరి శ్రీకాంత్ కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే స్పందించిన ఆయన తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు

# మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా 58 మందితో రక్తదాన శిబిరం





**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ మే 8**

హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ నాయకత్వంలో నియోజకవర్గ మొత్తం ఘనంగా మంత్రి జన్మదిన వేడుకల్లో భాగంగా యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణం సివిల్ హాస్పిటల్ లో రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ 58 వ జన్మదిన సందర్భంగా 58 మందితో పాటు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ చల్లూరి రాహుల్ రక్తదానం చేయడం జరిగింది అనంతరం యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ చల్లూరి రాహుల్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థి ఉద్యమాల నుండి కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలందించిన ఘన చరిత్ర కలిగిన వారు తెలంగాణ ఉద్యమంలో అనేకమంది ప్రాణాలర్పిస్తుంటే చూడలేక పార్లమెంట్లో తెలంగాణ కోసం కొట్లాడి బిల్లు ప్రవేశపెట్టించిన ఘనత ప్రభాకర్ అన్నకే దక్కుతుంది కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఆటుపోట్లు తిన్న ఏ ఒక్క రోజు పార్టీని విడిచిపెట్టకుండా పార్టీకి వెన్ను తట్టి నిలుస్తూ కార్యకర్తలకు అండగా ఉన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడంలో పొన్నం ప్రభాకర్ ది కీలక పాత్ర పోషించారు బీసీ కులగణలో దేశానికి ఆదర్శంగా కులగన్న చేయడంలో ప్రభాకర్ అన్న శ్రమ ఎంతో ఉంది మాలాంటి యువజన కాంగ్రెస్ వారికి ఒక ఆదర్శప్రాయకుడిగా ఉన్నాడని రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ జన్మదినం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొలువురి కిరణ్, సీనియర్ నాయకులు సొల్లు బాబు, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సుశీల, మహిళా పట్టణ అధ్యక్షురాలు పుష్పలత, మహిళా మండల అధ్యక్షురాలు పుల్ల రాధ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గోస్కుల నాగమణి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ తరుణ్, మండలం వైస్ ప్రెసిడెంట్ సంపంగి అరుణ్ కుమార్,సోషల్ మీడియా ఇంచార్జ్ మిడిదొడ్డు రాజు, మహిళా కమిటీ కరీమా

# సారూ బోరు మోటర్ బాబు చేయించండి..

**కరపత్రం ప్రతినిధి అందోలు ప్రతినిధి**



సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం అక్సాన్ పల్లి గ్రామ రైతు వేదిక వద్ద బోరు మోటరు చెడిపోయి నెలలు గడుస్తున్న ఏ ఒక్క అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. తాము పండించిన పంటను ఇక్కడే కుప్పలు పోసుకొని కల్లాలు ఏర్పాటు చేసుకున్న తమకు తాగడానికి నీళ్ల లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తమ బాధను పట్టించుకోని బోరు మోటర్ బాగు చేయించాలని రైతులు కోరుతున్నారు.

# కొండా దేవయ్యకు మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం మరియు అపెక్స్ కమిటీతో ఎలాంటి సంబంధం లేదు: అపెక్స్ కమిటీ స్పష్టీకరణ

కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి

ఈనెల 10వ తేదీన శ్రీ కొండా దేవయ్య ఏర్పాటు చేస్తున్న సమావేశానికి మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్రం మరియు అపెక్స్ కమిటీకి ఎలాంటి సంబంధం లేదని అపెక్స్ కమిటీ స్పష్టం చేసింది. ఈ విషయాన్ని ఇటీవల చైర్మన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన అపెక్స్ కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.సభలో కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తం రావు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ సుంకరి బాలకృష్ణ రావు, సభ్యులు వి. ప్రకాష్, సి. విట్టల్, మీసాల చంద్రయ్య, రౌతు కనకయ్య, లవంగాల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కొండా దేవయ్య తన అధ్యక్ష పదవి ముగిసిన వెంటనే రాష్ట్ర కమిటీతో సంప్రదించకుండా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడాన్ని అపెక్స్ కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. చైర్మన్ రవిచంద్ర వ్యక్తిగతంగా దేవయ్యను ఫోన్ చేసి సమావేశానికి ఎందుకు రాలేదని ప్రశ్నించగా, దేవయ్య “నాకు అపెక్స్ కమిటీతో ఎలాంటి సంబంధం లేదు” అని తేల్చి చెప్పారు. ఇదే విషయాన్ని వి. ప్రకాష్ తోనూ పునరుద్ఘాటించారు.దీని నేపథ్యంలో అపెక్స్ కమిటీ సమావేశంలో కొండా దేవయ్యకు ఇకపై సంఘంతో సంబంధం లేదని నిర్ణయించారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఎన్నికలు అపెక్స్ కమిటీ ఆధ్వర్యంలోనే నిర్వహిస్తామని, త్వరలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తామని కమిటీ ప్రకటించింది. ఈ ఎన్నికల నిర్వహణకు జేడీ లక్ష్మీనారాయణ, ఎర్ర నాగేంద్రబాబు మంగబాబు, లవంగాల అనిల్ కుమార్, ఊస రఘు లను పర్యవేక్షణ కమిటీ సభ్యులుగా నియమించారు.గతంలో కొండా దేవయ్య ని సంఘ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కానీ అనంతరం అపెక్స్ కమిటీ మార్గదర్శకాలను పాటించకుండా స్వేచ్ఛా నిర్ణయాలతో కులానికే అపహాస్యంగా మిగిలారు అని కమిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. కావున, కుల సోదరులు ఈ నెల 10వ తేదీన జరుగనున్న సమావేశానికి హాజరుకావొద్దని కమిటీ స్పష్టం చేసింది.కన్వీనర్:సర్దార్ పుట్టం పురుషోత్తం రావు, అపెక్స్ కమిటీ చైర్మన్, క్రమశిక్షణ కమిటీ:

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 09-05-2025

# మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా జమ్మికుంట శివాలయంలో అన్నదాన కార్యక్రమం

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 8**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ 58వ పుట్టినరోజు సందర్భంగా దేశిని కోటి ఆధ్వర్యంలో కేక్ కట్ కట్ చేసి జమ్మికుంట బొమ్మల గుడి శివాలయంలో పోన్నం ప్రభాకర్ అన్న పేరు పై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . దేశం కోటి మాట్లాడుతూ పున్నం ప్రభాకర్ అన్న ఎన్ ఎస్ యు ఐ నాయకుడు నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగిండు కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్లో ప్రాణాలకు తెగించి కొట్లాడిన గొప్ప నాయకుడు నాడు ఆంధ్ర నాయకులు పెప్పర్స్ పే దాడి చేసినా కూడా తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ఎంపీల అందరిని ఒక తాటిపై తీసుకొచ్చి సోనియా గాంధీని ప్రతిపక్ష నేత సుష్మా స్వరాజ్ గారిని మెప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు పోన్నం ప్రభాకర్ అన్న ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా



ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని ఉద్యోగులకు విద్యార్థులకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రి మెప్పించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి ఢిల్లీలో ధర్నా చేసి బీసీ రిజర్వేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నాడు పోన్నం ప్రభాకర్ అన్న ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎప్పుడూ చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన పదవులు చేపట్టాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో



ఎర్రబెల్లి రాజేశ్వరరావు సుంకరి రమేష్ సాయిని రవి జమ్మికుంట మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న .మారెపల్లి బిక్షపతి . ఎలగందుల శ్వేత శ్రీహరి .పిట్టల శ్వేత రమేష్. పొనగంటి సారంగం. దిడ్డి రామ్మోహన్. కుదాడి రాజన్న. గోల్లి పుల్లమ్మ మొగిలి. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న కాంగ్రెస్ నాయకులు పూదరి శివ .మరి రాంరెడ్డి. పంజాల అజయ్ ముద్దమల్ల రవి పోతుల శ్రీనివాస్ అశోక్ రాజ్ కుమార్ శ్రీను యూత్ కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజు ఎండి సజ్జు పాతకాల రమేష్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

# వరిగోస పడుతున్న రైతులు.. పట్టించుకోని అధికారులు

**కరపత్రం ప్రతినిధి అందోలు ప్రతినిధి**



ఆరుగలం శ్రమించి పంటను పండిస్తే దాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ అధికారులు నీళ్ల రక్తం వహించడంతో రైతన్నలు వరిగోసులు పడక తప్పడం లేదు. చేతికొచ్చిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తరలించి ఆరబోసుకున్న రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఒకపక్క వాతావరణ శాఖ వర్షాలు ఉన్నాయని హెచ్చరిస్తుండడంతో మరోపక్క ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండడంతో రైతులు తమ తమ వరికుప్పల వద్ద కాపలాదారులుగా పడి ఉంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని రైతన్నలు వాపోతున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద కనీసం తాగడానికి నీటి సౌకర్యం లేక ఎండలో చెట్ల నీడకు కూర్చునే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనాప్పటికీ ఇప్పటికైనా ధాన్యాన్ని కొనుగోలు చేసి తరలిస్తే కొంతవరకు తమకు మేలు జరుగుతుందని రైతులు కోరుతున్నారు.

# ఇల్లందకుంట.లో మంత్రి పున్నం ప్రభాకర్ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట మే 8**
ఇల్లందకుంట మండల కేంద్రంలో బీసీ సంక్షేమ, రవాణా శాఖల మాత్యులు పొన్నం ప్రభాకర్ జన్మదినం మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చన నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం ఇల్లందకుంట మండల కేంద్రంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.
పొన్నం ప్రభాకర్ కళాశాల కన్వీనర్ నుంచి ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్ష పదవి వరకు బాధ్యతలు చేపట్టి విద్యార్థి లోకానికి సేవలు అందించారని, అలాగే కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉన్న నాయకుడు పొన్నం ప్రభాకర్ ని తెలిపారు., ఉమ్మడి కరీంనగర్ ఎంపీ గా అనేక అభివృద్ధి కార్యక్రమాలను అందించిన ఘనత పొన్నం



ప్రభాకర్ దని, హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట రైల్వే స్టేషన్ ను ఆదర్శ స్టేషన్ గా అభివృద్ధి చేసిన ఘనత పొన్నం ప్రభాకర్ ది.
ఎంపీ గా పార్లమెంట్లో తెలంగాణ వాణిని వినిపించి, పెప్పర్ స్ప్రే కు గురై ప్రాణాలను లెక్క చేయకుండా తెలంగాణ కోసం పార్లమెంటులో పోరాడిన నాయకుడు పొన్నం ప్రభాకర్ గారని తెలిపారు. ఈ రోజు తెలంగాణ లో ప్రజా ప్రభుత్వంలో మంత్రిగా అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ప్రజలకు అందిస్తున్న నాయకుడు పొన్నం అని కొనియాడారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల ప్రజల పక్షాన



జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో :-ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, బుర్ర రమేష్, కనుమల్ల రామకృష్ణ, కనుమల్ల సంపత్,మీస రాజయ్య, గూడెపు ఓదెలు, చిరంజీవి, గోలి కిరణ్, పరమేశ్వర్, బొమ్మ శ్రీనివాస్, గుండారం సాయికుమార్, బండి మల్లయ్య, మిట్ట మోహన్ రావు, బైరెడ్డి కొండల్ రెడ్డి, మూడేళ్ల రమేష్, గురుకుల స్వామి భోగం సాయికుమార్, మారపల్లి వేణు, ఎండి గాపూర్, పైడిపల్లి దేవేందర్, మోత్కూరి శ్రీనివాస్, మనసాని రవి తదితరులు పాల్గొన్నారు.

# భరోసా ఆధ్వర్యంలో వృద్ధులకు చేతి కర్ర అందజేత



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**
రామగుండం పట్టణంలో నిస్సహాయ వృద్ధులకు భరోసా ఫౌండేషన్ ఆర్గనైజర్ నసీమ జన్మదినం సందర్భంగా 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంకొకరి తోడు అవసరం లేకుండా వారి సౌకర్యం కొరకు నడవడానికి చేతి కర్రను అందజేశారు. చేతి కర్రను వృద్ధులకు అందజేయడ%శీ%, వృద్ధుల మధ్య జన్మదినాన్ని జరుపుకున్నంత సంతోషంగా ఉందని, లబ్ధిదారులు కళ్ళల్లో ఉన్న ఆనందమే నాకు ఆశీర్వాదం అవుతుందని, రాబోయే రోజుల్లో కూడా నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లికొండ రాజేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ కి జన్మదిన శుభాకాంక్షలు

- పీసీసీ సభ్యులు పత్తి కృష్ణా రెడ్డి
- దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట మే 8**
విద్యార్థి నాయకుడిగా,తెలంగాణ కోసం పార్లమెంట్ లో కొట్లాడిన వీరుడిగా,అసెంబ్లీలో కులగణన బిల్లు పెట్టి బిసిల గొంతుకగా,ప్రజల మనసు గెలుచుకున్న బహుజన ముద్దు బిడ్డ బితెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కై పరితపిస్తున్న మా అభిమాన నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్ కి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు మంత్రి పొన్నం ప్రభాకర్ ని శాలువాతో సన్మానం చేసి గజమాలతో సత్కరించడం జరిగింది. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం లడ్డు ఇవ్వడం జరిగింది అధికారం లేనప్పుడు ఉమ్మడి కరీంనగర్




జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ని కాపాడటానికి విస్తృత పర్యటనలు, మండల స్థాయి వరకు కార్యక్రమాలు చేసిన నాయకులు పొన్నం ప్రభాకర్ అవకాశాలను సమర్ధవంతంగా పూర్తి చేయగలిగాం, నిరూపించుకున్నాం. మీ సేవా మార్గం ఎంతో మందికి దిక్సూచి. బిలిరాష్ట్ర సంక్షేమాభివృద్ధి లో రేవంతన్నకు అండగా ఉండే మా అభిమాన నాయకులు పొన్నం ప్రభాకర్ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో.. చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేష్, కిరణ్, కిషన్ రెడ్డి, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, నారాయణరెడ్డి, చిరంజీవి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దీక్షిత్ సురేష్ హుజరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వామి రెడ్డి మాజీ మండలాధ్యక్షుడు మహేందర్ హుజరాబాద్ టౌన్ అధ్యక్షులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 8**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమం రోడ్డు రవాణా శాఖ మంత్రివర్యులు వారి జన్మదినోత్సవ సందర్భంగా జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల గ్రౌండ్లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి జన్మదినోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ బ్లాక్- బి అధ్యక్షులు మోలుగూరి సదయ్య మాట్లాడుతూ మంత్రి ఆయురారోగ్యాలతో ఉంటూ రాబోయే రోజులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరడం జరిగింది. జమ్మికుంట వాకర్స్ అసోసియేషన్ జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాకర్స్ కాసుభోజుల వెంకన్న, సలీం, కనకం తిరుపతి, ప్రభుదాస్, గుండేటి శ్రీధర్, ఎదులాపురం, వెంకన్న, కొండరాజు, తిరుపతి శ్రీనివాసు, సిటికేసి కోటి తదితరులు పాల్గొన్నారు.

# సాయినగర్ బాబా ఆలయం వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం

**కరపత్రం ప్రతినిధి వేములవాడ మే 8**
మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1476 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో గురువారం రోజున స్థానిక లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర మరియు సాయినగర్ బాబా ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికుమార్ శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు ప్రతాప సంపత్ స్వప్న దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర





దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు నాగుల చంద్రశేఖర్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్ పాల్గొన్నారు.

# మనస్థాపానికి గురై రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న యువకుడు

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మే 08**



జమ్మికుంట లో ప్రేమ విఫలమై మనస్థాపానికి గురై రైలు కిందపడి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. దార ఏల్లేష్ వయస్సు 23 సంవత్సరాలు ఇల్లందకుంట నివాసి ఇంటర్మీడియట్ జమ్మికుంట లో చదువుచున్నప్పుడు వరలక్ష్మి అనే అమ్మాయి తో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది కానీ వరలక్ష్మి వేరే వ్యక్తిని వివాహం చేసుకోవడం వలన ప్రేమ విఫలమై మనస్థాపం చెంది జమ్మికుంట రైల్వే స్టేషన్ లో ఎదో రైలు బండి కింద పడి ఆత్మ హత్య చేసుకొని చనిపోయాడు అని మృతుని తల్లి అయిన రాజేశ్వరి తెలిపినది. ఇట్టి కేసును జి. తిరుపతి ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండము పరిశోదన